




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 12, డిసెంబర్, 2025


- మొదటి విడత పోలింగ్ 90.08 శాతం నమోదు
- రఘునాథపాలెం మండలం వివి పాలెం జెడ్పీహెచ్ఎస్, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్





## ప్రశాంతంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, సూర్య బ్యూరో : మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు

2వ పేజీలో...



## ఆరు పంచాయతీల్లో విజయం దిశగా బీఆర్ఎస్



- ప్రజలు విశ్వసించిన నాయకుడు కాసాని చంద్రమోహన్
- బీఆర్ఎస్ నాయకుడిగానే నిలిచిన సేవామూర్తి
- పదవి లేకుండానే ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన వ్యక్తిత్వం
- పేదల ఇంటికే వెళ్లి సహాయం చేసే అరుదైన నాయకుడు
- ఆరు కీలక పంచాయతీల విజయానికి అహర్నిశలు శ్రమ

అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండల రాజకీయాల్లో ప్రజల నమ్మకాన్ని సంపాదించిన ప్రముఖ నాయకుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాసాని చంద్రమోహన్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది. అధికారంలో లేకపోయినా, పదవి లేకపోయినా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో ముందుండే చంద్రమోహన్ నాయకుడిగా కాకుండా సేవకుడిగా నిలుస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఏ పేదవాడు సమస్యతో తన వద్దకు వచ్చినా వెనుకాడకుండా వీలైనంత సహాయం చేయడం ఆయన నిత్యకృత్యంలా మారింది.

2వ పేజీలో...




## ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు
- కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ... గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం సూర్య బ్యూరో : జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు.

2వ పేజీలో...




## మధిర, ఎర్రుపాలెం మండలాల మొదటి విడత ఎన్నికలు ప్రశాంతం

### వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్

## ఆసక్తి చూపని ఓటరు




- మణుగూరులో 62.46 శాతం పోలింగ్
- అత్యధికం బుగ్గ లో 89.71 శాతం
- అత్యల్పంగా కూనవరంలో 44.62 శాతం ఓటింగ్ నమోదు
- పల్లె ఓటర్లే చైతన్య వంతులు

మణుగూరు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు.ఇందుకు నిదర్శనంగా గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి.మణుగూరు మండలంలో మొత్తం పద్నాలుగు పంచాయతీలలో ఎన్నికలు జరిగాయి.

2వ పేజీలో...

# ప్రశాంతంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

















మొదటి పేజీ తరువాయి

చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తం ఖమ్మం జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో 90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆరు పంచాయతీల్లో విజయం దిశగా బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

తనకు ప్రతిష్టాత్మకమైన పదవి లేకపోయినా, బీఆర్ఎస్ బలపరిచిన ప్రాంతాల్లో పని చేస్తూ, ముఖ్యంగా ఆరు కీలక పంచాయతీల బాధ్యతను భుజాలపై వేసుకుని గ్రామాల మధ్య తిరుగుతూ ప్రజలకు చేరువవుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా గ్రామాల్లో తిరుగుతూ, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని పార్టీ గెలుపు కోసం తన శక్తినంతా వినియోగిస్తున్నారు. చిన్ననాటి నుంచే ఇంట్లో ఉన్న రాజకీయ వాతావరణం ఆయనలో ప్రజాసేవ పట్ల ఆసక్తిని పెంచిందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేకంగా పేద కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, అవసరం ఉన్నప్పుడు నేరుగా వారి ఇంటికి వెళ్లి సహాయం చేయడం ఆయన ప్రజాదరణను మరింత పెంచింది. అశ్వారావుపేట మండల పరిధిలో అత్యంత కఠినమైన పంచాయతీలలో కూడా పని చేయడానికి సిద్ధపడటం, పార్టీ విజయానికి ఏమాత్రం రాజీ పడకుండా కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా కార్యకర్తలు చెబుతున్నారు. ఇలాంటి సేవాభావం కలిగిన నాయకుడికి త్వరలోనే మంచి పదవి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆయన పర్యవేక్షణలో ఉన్న పంచాయతీలు ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధిస్తాయన్న నమ్మకం గ్రామస్థుల్లో కనిపిస్తోంది.

**పేదల ఇంటికే వెళ్లి సహాయం చేసే నాయకుడు :**

చంద్రమోహన్‌ను చూసే ప్రతి ఒక్కరూ ముందుగా గుర్తుచేసుకునేది ఆయన సేవాభావం. వ్యవసాయం, వైద్యం, అత్యవసర పరిస్థితులు, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ, అవసరమైతే స్వయంగా వెళ్లి సహాయం చేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. ప్రజలు తమ సమస్యలు చెప్పేలోపే వాటి పరిష్కారం కోసం ప్రయత్నించే నాయకుడిగా ఆయన నిలుస్తున్నారు.

**ఆరు పంచాయతీల విజయ లక్ష్యంతో అహర్నిశలు శ్రమ :**

పెద్ద పార్టీ నాయకులు చేసే విధంగా, ఎలాంటి పదవి లేకుండానే ఆరు కీలక పంచాయతీల బాధ్యత తీసుకుని తిరుగుతున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలను కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుని, పార్టీపై నమ్మకం పెంపొందించేలా పనిచేస్తూ, బీఆర్ఎస్ గెలుపు కోసం బలమైన వేదికను సిద్ధం చేస్తున్నారు.ఆరు పంచాయతీల బాధ్యతను స్వయంగా తీసుకుని నాయకత్వం వహిస్తున్న చంద్రమోహన్ మార్గదర్శకత్వంలో, ఆరు పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు అత్యధిక మెజారిటీలతో గెలుస్తారనే నమ్మకం ఇప్పటికే ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామాల నడుమ తిరుగుతూ ప్రజలకు చేరువైన చంద్రమోహన్ కృషి ఫలితంగానే ఈ విజయం ఖాయం అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం, కష్టపడి పనిచేసే చంద్రమోహన్ నాయకత్వం, రెండూ కలిసి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని గ్రామస్తుల నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

మొదటి పేజీ తరువాయి




పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే 6వేల మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# పినపాకలో...కాంగ్రెస్ దే మెజారిటీ



**పదిహేను స్థానాల్లో కాంగ్రెస్**

**ఏడు స్థానాల్లో బీఆర్ఎస్, సిపిఎం కూటమి**

**మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య(మేజర్ న్యూస్) :** స్థానిక ఎన్నికల్లో పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 15 మంది, సిపిఎం, బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఏడుగురు, ఇండిపెండెంట్ సర్పంచిగా ఒకరు గెలుపొందారు.మండలంలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి వివాదాలకు తావు లేకుండా అధికారులు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారు. స్థానిక పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులు జానంపేట, దుగ్నేపల్లి, టీ. కొత్తగూడెం, ఈ. బయ్యారం, పినపాక, తోగ్గూడెం, సీతంపేట, ఉప్పాక, సీతారాంపురం, పోట్లపల్లి, భూపాలపట్నం, పాండురంగాపురం గెలుచుకోగా, బిఆర్ఎస్ పార్టీ అమరారం, ఎల్చిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లి, మల్లారం, చేగర్చల, గడ్డంపల్లి పంచాయతీలను గెలుచుకోగా, సిపిఎం పార్టీ బిఆర్ఎస్ సహకారంతో బోటిగూడెం పంచాయతీలను గెలుచుకున్నాయి.

# ఆసక్తి చూపని ఓటరు

మొదటి పేజీ తరువాయి

కానీ మొత్తంగా 62.46 శాతమే పోలింగ్ నమోదయ్యింది.పల్లెల్లో నివసించే ఓటర్లే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపారు. అత్యధికంగా బుగ్గ పంచాయతీలో 89.71 శాతం ఓటింగ్ నమోదు కాగా..అత్యల్పంగా కూనవరం పంచాయతీలో 44.62 శాతం..సమితి సింగారం పంచాయతీలో 54.49 శాతం మాత్రమే ఓటింగ్ నమోదు కావడం విశేషం.ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వాలు,అధికారులు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఓటు వేసేందుకు సుముఖత చూపక పోవడం బాధాకరమే.తమ ప్రాంత అభివృద్ధి కోసం పల్లెల్లో నివసించే ప్రజలే చైతన్యవంతులై ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. కానీ పట్టణంలో నివసించే వారే ఓటు హక్కును వినియోగించుకోవకపోవడం కొంత ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-క్యాన్సర్ పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన సంయుక్తంగా కల్పిద్దాం
-హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలి
-జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన హెచ్.పి.వి. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలకమని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. ఆంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ ' అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీయ పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ) భవిష్యత్తు అవకాశాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు.హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలికలలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా కలిసి పని చేయాలని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్ ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని, మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటేషన్ ఇస్తామని, చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని, దీని నివారణకు వ్యాక్సిన్లు,





పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని, టీకాలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ. డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి. డా. కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు, డా. అరుణాదేవి, డా. ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, కమ్యూనిటీ మొబిలైజర్ రఘురామ్, పి.హెచ్.సి. డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధరావత్ అనురాధ ఏకగ్రీవం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గాల కతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ధరావత్ అనురాధ ను గెలిపించడానికి నామినేషన్ల తదనంతరం జరిగిన పరిణామ క్రమంలో రెబల్స్ భానోత్ నరసింహ నాయక్ దారావతులాలు, వార్డు మెంబర్లను ను ఏకతాటిపైకి తీసుకువచ్చి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధ ను ఏకగ్రీవం చేసుకున్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు 48 వార్డు సభ్యులు బరిలో ఉండటంతో అయోమయం నెలకొన్నది జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నామినేషన్ వేసిన నరసింహ నాయక్ ను ఒప్పించడం జరిగిందని, 12 వార్డులలో కూడా ఒక అభ్యర్థి మాత్రమే ఉండేటట్లుగా చేయడం జరిగిందని, పార్టీ గీత దాటితే ఎవరికైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో చిన్న



సమస్యలు వస్తేనే పరిష్కరించుకోలేమని, అలాంటిది ఒక జాతీయ పార్టీలో గ్రామస్థాయిలో పరిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం ప్రకటించారు. గ్రామం అంతా ఏకత్రాటిపైకి రావడం ప్రత్యర్థి బలహీనమైన అభ్యర్థి కావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. సమావేశం అనంతరం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, చల్ల స్వాతి, మేకల మల్లికార్జునరావు, బోడ శ్రీను,గుగులోత్ బావ్ సింగ్,బానోత్ స్వర్ణకుమారి, కొమ్మినేని శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ పాషా మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, షేక్ మీరంబి బాదావత్ రాజి, భూక్యా అరుణ, బానోత్ రామచంద్రు, మరియు తదితర ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మధిర, ఎర్రుపాలెం మండలాల మొదటి విడత ఎన్నికలు ప్రశాంతం

-వైరా ఇంచార్జి ఏసిపి వసుంధర యాదవ్





**మధిర ఆర్సి సూర్య మేజర్ న్యూస్**
మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# అత్యధికం వియం బంజర్, అత్యల్పం కేడబ్ల్యూ చౌడవరం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో ఎన్నికల ప్రచారం ఊపొందుకుంది. 33 పంచాయతీలలో 32 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా రెండు పంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి. 30 పంచాయతీలకు మూడో విడతలో 17న ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలంలో అత్యధిక ఓటర్లు వియ్యం బంజర గ్రామ పంచాయతీలో తమ ఓటుని వినియోగించుకోనున్నారు. వియ్యం బంజర్లో అత్యధికంగా 3163 ఓటర్లు, పెనుబల్లి 2927, చింతగూడెం 2656 ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా కే డబ్ల్యు చోడారం పంచాయతీలో 493 ఓటర్లు ఉన్నారు. పార్థసారథి పురం పంచాయతీలు 619 ఓటర్లు, భవనపాలెం 712, కరాలపాడులో 728 ఓటర్లు ఉన్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.



# మతి స్థిమితం లేని వ్యక్తిని చేరదీసి ఆరోగ్య వంతునిగా చేసి కుటుంబ సభ్యులు అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మధ్యప్రదేశ్ రాష్ట్రం వెళ్లి తిరిగి వస్తుండగా తెలంగాణ రాష్ట్రం భూపాల్ పల్లి జిల్లా భూపాల్ పల్లి కాళేశ్వరం అటవీ ప్రాంతంలో 35 సంవత్సరాల గుర్తుతెలియని మగ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి మాసిన బట్టలతో పెరిగిన జుట్టుతో నడవలేని స్థితిలో నడుస్తుండగా అన్నం ఫౌండేషన్ ఆ వ్యక్తి దుస్థితిని చూసి చలించి అతన్ని చేరదీసి భూపాల్ పల్లి పోలీసుల ముందు హాజరు పరచగా భూపాల్ పల్లి పోలీసులు ఇతను మతిస్థిమితం కోల్పోయి ఏమీ చెప్పకుండా అడవి ప్రాంతంలో తిరుగుతున్నాడని పోలీస్ వారి సమాచారం మేరకు భూపాల్ పల్లి నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి తరలించి సపర్యలు చేసి ఆకలి తీర్చి అతన్ని విచారించగా నాది సికింద్రాబాద్ లాల్ బజార్ శాస్త్రి నగర్ కు చెందిన వ్యక్తిని నా పేరు శేఖర్ తండ్రి పేరు కుమార్ తల్లి పేరు కళ భార్య పేరు ఇందు ఇద్దరు పిల్లలు పాప బాబు పాప పేరు చాందిని అని తెలిపాడు. నాన్న తోపుడు బండిమీద అల్లం వెళ్ళిపోయారు శాస్త్రి నగర్ లో అమ్ముతాడని చెప్పినాడు ఇట్టి సమాచారాన్ని ఇంటర్నెట్ ద్వారా సికింద్రాబాద్లోని తిరుమలగిరి పోలీసు వారికి సమాచారం ఇవ్వగా, పోలీసు వారు కుటుంబ సభ్యులకి ఫోటోతో పాటు వివరాలు తెలియపరచగా కుటుంబ సభ్యులు వీడియో కాల్ ద్వారా చూసి గుర్తుపట్టి గురువారం సాయంత్రం హైదరాబాదు నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి చేరుకున్నారు తల్లి కళ మేనమామ రాజేష్ మేనత్త రజిని ఖమ్మం టూ టౌన్ పోలీస్ సమక్షంలో శేఖర్ ను తల్లి కళ మేనమామ రాజేష్ మేనత్త రజనీకు అప్పగించడం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఈ మతిస్థిమితం లేని శేఖర్ గత ఆరు సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయినాడు ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు తప్పిపోయినడని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ కూడా చేసి ఉన్నారట
ఇతను గతంలో ఆటో తోలి కుటుంబాన్ని పోషించే వాడట కుమారుడు గత ఆరు సంవత్సరాలుగా ఆచూకీ లేక చనిపోయి ఉంటాడని భావించిన తల్లి కుటుంబ సభ్యులు ఇతని ఫోటో పెట్టి పిండప్రధానం చేశారని త్వరలోనే కర్మకాండలు చేయాలని నిర్ణయించుకున్న తరుణంలో చనిపోయి ఉంటాడని అనుకున్న కుమారుడి సమాచారం తెలియగానే ఆగమేఘాలమీద సికింద్రాబాద్ నుండి ఖమ్మం వచ్చి తన కుమారుడిని చూసి బోరున ఏడ్చినారు. ఇతను పిల్లలు చిన్నతనం లో ఉండగానే వెళ్ళిపోయినాడని భార్య పిల్లలు తండ్రి అని ఏడుస్తున్నారని తెలిపారు. తమ భర్త బ్రతికున్నడని పిల్లలు కూడా తండ్రి బతికున్నాడని తెలియగానే వెంటనే తీసుకురండి అని ఏడుస్తున్నారనీ, భార్య ఇళ్లల్లో కూలి పని చేసుకుని జీవిస్తుందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీస్ వారు అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

**-మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు**

**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి**



**కల్లూరు, డిసెంబర్ 11(సూర్య న్యూస్) :**
చేసిన అభివృద్ధి పనులే గ్రామ పంచాయితీ సర్పంచ్ గా మమ్ములను గెలిపిస్తాయని మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు, సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి అన్నారు. మండలం లో రఘునాధ గూడెం గ్రామపంచాయతీలో మహాకూటమి టిడిపి, జనసేన, కాంగ్రెస్ బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి పోటీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు, సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసానని అభివృద్ధి పనులే మమ్ములను గెలిపిస్తాయని అన్నారు. సండ్ర సహకారంతో ఇళ్ళు లేని నిరుపేదలకు కెసిఆర్ ప్రభుత్వంలో 40 డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వటం జరిగిందని అన్నారు. 25 లక్షలతో రైతు వేదిక,25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 12 లక్షలతో క్రిమిటోరియ, ఎస్సీ కాలనీకి 36 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని అన్నారు. గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు సుమారు కోటి రూపాయలతో ఏర్పాటు చేశామని, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధి పనులు చేసానని అన్నారు. నాలుగున్నర లక్షల రూపాయలతో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశామని, క్రీడా ప్రాంగణం, డంపింగ్ సెట్ 2.60 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు చేపట్టామని అన్నారు. పిల్లల చదువులను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తు గ్రామ ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలకు ఐదున్నర కుంటల స్థలం సొంత డబ్బులతో కొనుగోలు చేసి ఇచ్చానని అన్నారు. కరోనా కష్టకాలంలో గ్రామ సర్పంచ్ గా పార్టీలకతీతంగా ఎంతో కష్టపడి పనిచేసానని గుర్తు చేశారు.

మా గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు కొత్తగా చేసింది ఏమీ లేదని అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నా సతీమణి వరలక్ష్మి పోటీ చేస్తుందని ఉంగరం గుర్తుపై ఓటు వేసి మమ్మల్ని ఆదరించి గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు. గ్రామ సర్పంచిగా ఎన్నికైన వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం చేపడ తానని, మిగిలిన ఇంటర్నల్ రోడ్లు 25 లక్షలతో పనులు చేపడతానని, పంచాయతీ నిధులతో డబుల్ బెడ్ రూములలో సీసీ రోడ్డు లు ఏర్పాటు చేస్తానని పలు హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావేటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ చల్లగొండ వెంకటేశ్వరరావు, పడిశాల రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహారావు, కుక్కా అంజయ్య, పాశం నాగేశ్వరావు, శీలం కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్కే సలీం, ఈడే కృష్ణయ్య పలువురు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతు

**-టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి మద్దతు ఇస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మేజర్ పంచాయతీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక ఆడబిడ్డగా సమస్యల పై అవగాహన కలిగిన, విద్యావంతురాలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం టీజేఎస్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్లలో పంచాయతీలను పట్టించుకోని బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు తీగ రాముడు,మందడి వెంకట్ రెడ్డి,జి నాగమణి, బెల్లంకొండ నాగేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు రాయపడి నవీన్,మామిడి వెంకన్న,బొడ్డు బొందయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా 90.67 శాతం పోలింగ్ నమోదు

**-వెల్లువెరిసిన ఓటర్ల చైతన్యం... ఆళ్లపాడులో 94.90శాతం పోలింగ్**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన 21 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ 90.67 శాతం నమోదైంది. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగి సాయి. బోనకల్ పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ డిసీపీ అడ్మిన్ రామానుజం సందర్శించారు. పకడ్బందీగా బందోబస్తును నిర్వహించాలని ఆదేశించారు. మండలంలోని ఆళ్లపాడు పంచాయతీ 94.90శాతం నమోదు ఓటింగ్ లో ప్రథమ స్థానంలో నిలిచింది. గ్రామాల వారీగా నమోదైన పోలింగ్ సరళి చూస్తే బోనకల్ లో 87.42 శాతం, బ్రాహ్మణపల్లిలో 90.21, చిన్నబీరవల్లిలో 92.07 చిరునోములలో



90,19, చొప్పకట్లపాలెంలో 94.58, గార్లపాడులో 94.41, గోవిందా పురం (ఎ)లో 92.57, గోవిందాపురం(ఎల్)లో 90.75, జానకీపురంలో 89. 70, లక్ష్మీపురంలో 91.04, మోటమర్రిలో 88.69, ముష్టికుంట్లలో 93. 42, నారాయణపురంలో 91.69, పెద్దబీరవల్లిలో 90.60, రామా పురంలో 93.77, రాపల్లిలో 86.25, రావినూతలలో 86.10, రాయ నపేటలో 9325, సీతానగరంలో 89.06 తూటికుంట్లలో 93.88 శాతం పోలింగ్ నమోదైంది. మండల వ్యాప్తంగా 34.570 మంది ఓటర్లు ఉండగా 31,346 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని రఘురాం హాస్పిటల్ రోడ్ లో బుధవారం సాయంత్రం చోటుచేసు కుంది. స్థానికులు తెలి పిన వివరాలు ప్రకారం ఇమ్మినేని అనూష (37) ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్ రూమ్ లో ఫ్యాన్ కు చీరతో ఉరివేసు కొని మృతి చెందినది. భర్త, చుట్టుపక్కల వారు గమనించి పోలీ సులకు సమా చారం అందించగా ఎస్ ఐ ప్రదీప్ సంఘటన స్థలానికి చేరుకొని, కుటుంబ సభ్యుల సమక్షంలో మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివ రాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఒక కుమార్తె ఉంది.

# గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా....

**-40 ఏళ్లుగా గ్రామానికి సేవ చేస్తున్న...**
**-చేసిన అభివృద్ధి మమల్ని గెలిపిస్తుంది ....**
**-ఉంగరం గుర్తుపై ఓటు వేయండి...**
**-ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు**
**-చంద్రుపట్ల బిఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మి**

**కల్లూరు డిసెంబర్11(సూర్య న్యూస్)**

చంద్రుపట్ల గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దటమే మా ముందున్న లక్ష్యం అని ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి అన్నారు. గురువారం కాటంనేని నివాస గృహంలో మాట్లాడుతూ గత 4 దశాబ్దాలుగా మేము గ్రామానికి చేసిన పనులే మమ్మల్ని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రుపట్ల గ్రామంలో టిడిపి, సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని మా గుర్తు ఉంగరం గుర్తు అని ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి ప్రజలు మమ్మల్ని ఆదరించి గెలిపించాలని కోరారు. మా గ్రామంలో 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునేందుకు వారు ఉండటానికి నివాస గృహాలు లేకుండా ఇబ్బంది పడుతున్న సమయంలో 15 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఎస్సి, ఎస్టి, బిసి ప్రజలకు కాలనీ ఏర్పాటు చేశామని తెలిపారు. ముగ్గు వెంకటాపురం లో ఉన్న మత్స్యశాఖ సొసైటీ అందులో నుండి విభజించి చంద్రుపట్ల గ్రామానికి 150 మందితో కూడిన సభ్యులతో సొసైటీ ఏర్పాటు చేశామని తెలిపారు. మా గ్రామంలో రజకులను ఆదుకునేందుకు రజక సంఘం సొసైటీ ఏర్పాటు చేసి ఒక చెరువును సర్వ హక్కులు వారికి కల్పించామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి పింఛను 200 నుండి పెరిగిన 2 వేల వరకు అందరికీ మేము ఇప్పించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు 250 కాలనీలు ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వంలో కెసిఆర్ ప్రభుత్వం నందు ఇరవై డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించమని తెలిపారు. చెన్నూరు సొసైటీ చైర్మన్ గా ఉండగా సుమారు 200 మందికి రుణాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. పొలాలకు వెళ్ళటానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పుడు చంద్రుపట్ల నుండి ఎర్రబోయినపల్లి వెళ్లడానికి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నిధులతో రహదారి ఏర్పాటు చేశామని తరువాత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రైతుల భాగస్వామ్యం ప్రభుత్వ నిధులతో బీటీ రోడ్ వేసామని తెలిపారు. చంద్రుపట్ల నుండి జిడిపిపల్లి కి బీటీ రోడ్డు నిర్మాణం చేయించడం జరిగిందని అన్నారు. గ్రామంలో రెండున్నర కోట్లతో సండ్ర సహకారంతో సీసీ రోడ్డులు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే డిఆర్డిఏ నుండి మాజీ ఎమ్మెల్యే సండ్ర సహకారంతో రెండు కోట్ల రూపాయలతో నూతన భవనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులను దృష్టిలో పెట్టుకొని సొసైటీ గోడౌన్ ఏర్పాటు చేశామని అన్నారు. కొత్త కాలనీలో వాటర్ పైప్లైన్, విద్యుత్ లైన్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేసేయమని అన్నారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ద్వారా 3 చేతిపంపులు ఏర్పాటు చేసామని, గ్రామంలో బోర్లు వేయించామని తెలిపారు. మాలపల్లి ఎస్సీ కాలనీలో నీటి కొరత ఏర్పడడంతో ప్రత్యేకంగా పైపులైన్లు వేసి ఇబ్బందులు తొలగించామని తెలిపారు. మాలపల్లి స్మశాన వాటికలో ఫెన్సింగ్, బోరు, కాంపౌండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్ఎస్పి కాలువ నుండి రెండు తూములు ఏర్పాటు చేసి పంచరాయి భూములకు సుమారు 200 ఎకరాలకు నీళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో గ్రామ సర్పంచ్ గా ఉన్న మా తండ్రి కాటమనేని నాగయ్య పాత మాలపల్లికి స్థలం కొని కాలనీ ఏర్పాటు చేశారని అన్నారు.

**ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం**





గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించిన వెంటనే మొట్టమొదటిగా చేసే పని రైతులకు ఉపయోగపడే విధంగా కొత్త కుంట ఆయకట్టు దారి ఏర్పాటుకు మరమ్మతులు చేయడం జరుగుతుందని అన్నారు. మాలపల్లి స్మశాన వాటికకు దారి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి గమనించి స్థలం కొని దారి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో కోతులు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయటం, మిగిలిపోయిన సిసి రోడ్లు ఏర్పాటు, విద్యుత్ లైన్లు ఏర్పాటు, త్రాగునీటి ఏర్పాటు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయటం, కల్లూరు నుండి చ%శీ%ద్రుపట్ల వరకు డబల్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని, అందరి సహకారంతో ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడంలో విశేషమైన కృషి చేస్తామని పలు హామీలతో కూడిన వరాలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పరిగడుపు కృష్ణయ్య, పరిగడుపు సూరయ్య, మేకల రాజేష్, పెరుమల్ల ఆశీర్వాదం, మేకల కరుణాకర్, పరిగడుపు శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పల్లెల్లో అభివృద్ధి - ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

**- ఎమ్మెల్యే రాగమయి విస్తృత ప్రచారం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలో గురువారం పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈనెల 17వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఎరుగట్ల గ్రామంలో రాష్ట్ర నేత డాక్టర్ మట్ట దయానంద్ పర్యటించి రోడ్డు షో నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భవన్నపాలెం, పార్థసారథి పురం, రామచంద్ర రావు బంజర్, వియ్యం బంజర్, బయ్యన్నగూడెం, పాత కుప్పనగుంట్ల, కుప్పెనకుంట్ల, తుమ్మలపల్లి, ముత్తగూడెం గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రోడ్డు షో నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు.







## గ్రామంలో 95 ఏళ్ల వృద్ధురాలి ఘటన చర్చనీయాంశం

**-ప్రజానాయకుడిపై విశ్వాసం ప్రతిఫలనం**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

స్థానికంగా ప్రాధాన్యం కలిగిన నాయకుడు రాయల వెంకటేశ్వర్లు పట్ల గ్రామ ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించే సంఘటన ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 95 ఏళ్ల బంక బద్రమ్మ అనే వృద్ధురాలు, తన వయస్సు మరియు ఆరోగ్య పరిమితులు ఉన్నప్పటికీ, గ్రామంలోని సుమారు 100 అడుగుల ఎత్తైన వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కడం నివాసితులను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధిగా చూడాలనే అభిలాషతో బద్రమ్మ ఈ చర్యకు ఒడిగట్టినట్లు తెలుస్తోంది. సంఘటన వివరాలు తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న వెంకటేశ్వర్లు, వృద్ధురాలిని సముదాయం చేస్తూ, ఇలాంటి చర్యలు వయస్సుకు మరియు ఆరోగ్య పరిస్థితులకు అనుకూలం కాదని సూచించారు. ఆయన విజ్ఞప్తి వెంటనే బద్రమ్మ కిందికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..ఈ సంఘటనతో గ్రామంలో విస్తృత చర్చ జరుగుతోంది. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, ఈ ఘటన ప్రజలు వెంకటేశ్వర్లు పై ఉంచుకున్న నమ్మకం, గౌరవానికి ప్రతీకగా భావిస్తున్నారు.

## ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం...

**జుజ్జుల్ రావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ దాట్ల అనూష...**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జుజ్జుల్ రావు పేట గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దాట్ల అనూష గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపి ంచాలని కోరారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని కోరారు.. తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన కష్టం వచ్చిన ఆదుకుంటానన్నారు. పాలేరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు...



# తలంపాడులో జోరు పెంచిన కాంగ్రెస్ ప్రచారం



-సర్పంచ్ అభ్యర్థి అంబేద్కర్ భారీ ప్రజాదరణ
-ప్రసాద్ రెడ్డి విస్తృత ప్రచారం
-ఉంగరం గుర్తుపై ఓటు వేయండి..
-గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ మండలం తలంపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అంబేద్కర్ తరపున కాంగ్రెస్ పార్టీ ప్రచారం గురువారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమానికి తెలంగాణ గృహ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి , ప్రత్యేక అతిథులుగా హాజరై గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తుల నుండి ఉత్సాహవంతమైన స్వాగతం ప్రచార కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నాయకులను ఆహ్వానించారు. గ్రామ ప్రజలను పలకరిస్తూ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,"గత కొన్నేళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువై వారి అసలు సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపుతున్న ఏకైక పార్టీ తలంపాడు అభివృద్ధి కోసం అంబేద్కర్ మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను" అని తెలిపారు.గ్రామాభివృద్ధి మా ధ్యేయం గ్రామంలో ప్రాథమిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల విస్తరణ, రైతులకు సహాయం వంటి అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని గుర్తు చేశారు.సర్పంచ్ అభ్యర్థి అంబేద్కర్ మాట్లాడుతూ,"గ్రామాభివృద్ధి కోసం నేను కట్టుబడి పనిచేస్తాను. మన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని మీ అందరినీ వినయపూర్వకంగా కోరుతున్నాను" అని సమావేశంలో ప్రజలకు అపీలిచేశారు. తలంపాడు గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తాను. పారదర్శక పాలన, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు నా ముఖ్య లక్ష్యాలు" అని పేర్కొన్నారు. అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్కు తమ మద్దతు ప్రకటించారు.

## సమస్య లేని గ్రామముగా తీర్చిదిద్దుతా..



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
అమ్మపాలెం గ్రామపంచాయతీలో సమస్యలన్నిటి పరిష్కారం కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని, నాకు అవకాశం కల్పించాలంటూ అమ్మపాలెం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లారి మంగమ్మ అన్నారు. గురువారం అమ్మపాలెం గ్రామంలో సర్పంచ్ మంగమ్మ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం తీసుక కృషి చేస్తానని ఒక్క అవకాశం నాకు కల్పించాలని కోరారు.లోక వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు , కొవ్వూరు నాగచంద్రం, ఈడ వెంకటేశ్వరరావు, ఈడ కృష్ణారావు, సాదు రామకృష్ణ, చిలక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి దూకుడు





**కల్లూరు,డిసెంబర్11(సూర్య న్యూస్):**
వినూత్న ప్రచారానికి నాంది పలికిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు.మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా మండల పరిధి పేరువంచ గ్రామం పంచాయితీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస రావు పోటీలో ఉన్న అభ్యర్థులను హడలెత్తిస్తున్నారు.డిసెంబర్ 17న జరగబోయే సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి గ గెలిపిస్తే సొంత నిధులతో 12 హామీల మెనిఫెస్టో ని 100 రూపాయల బాండ్ పేపర్ పై రాసి గ్రామం లో ఇంటి ఇంటికి ప్రచారం చేయడం తో పాటుగా సుమారు 1500 మంది ప్రజల సమక్షంలో 12 హామీల ను వివరించడం జరిగింది. ఈ హామీలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో మహిళ ఓటర్ల విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తుంది. అలానే గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,
అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపియటంతో ఓటర్ల కొండపల్లి శ్రీనివాస రావు వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.వాలీబాల్ గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. ఎరువంచ పోరులో గెలుపెవరిదో వేచిచూడాల్సిందే

## శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారికి ఘనంగా అభిషేకాలు హోమ పూజలు





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 11 :**
మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 4 నుంచి ప్రారంభమైన నాలుగవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి పూజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం పంచామృతాభిషేకం పళ్ళ రసాలతో అమ్మవారికి అభిషేకం బోనాల సమర్పణ పూజలు జరుపుకున్నారు ఆలయ ఆవరణలో శ్రీ లలిత హోమం పూజ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు ఆలయ కమిటీ భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ దంపతులు వివిధ గ్రామాల నుండి వచ్చిన అశేష భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకుపోతున్న భూక్య ప్రసాద్

– కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వివిఎం బంజర్ అభ్యర్థి భూక్యా ప్రసాద్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఏమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్,రాష్ట్ర నేత దయానంద్, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని వివిఎం బంజర్ కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా ప్రసాద్ అన్నారు. పెనుబల్లి మండలంలోని వంగా ముత్యాల బంజర్ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్యా ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పంచాయతీ పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలించాలని కోరారు. గతంలో తన తల్లి సర్పంచ్ గా గ్రామానికి చేసిన ప్రగతి ని గుర్తు చేస్తూ సర్పంచ్ గా సిసి రోడ్లు, డ్రైనేజి లు, గ్రామాన్ని ఆధునికరించామని యువతకు ఉపాధి, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులు పరిష్కరించామని గ్రామంలోని పారిశుద్యం నిర్మూలించి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు, ఇతర సమస్యలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి వివిఎం బంజర్ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్ధతకు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రసాద్ కోరారు. సర్పంచ్ గా గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించాలని ఓటర్లను కోరుతూ ఈ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి బలపరిచిన రమేష్ బాబును గెలిపించండి




ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఎన్నికలో టిఆర్ఎస్, బిజెపి,జనసేన బలపరిచిన తెలుగుదేశంపార్టీ సర్పంచ్ అభ్యర్థి చాందావత్ రమేష్ బాబు గెలుపును ఆకాంక్షిస్తూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ,కూటమి నాయకులు తాండ్ర నాగరాజు, బట్టు రమేష్, అభ్యర్థిని పరిచయం చేస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు.గురువారం రోజు ఆంజనేయస్వామి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రచారం మొదలు పెట్టారు. కూటమి అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే వారు చేయదగిన హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఇషాక్,చిన్నారి, నాని, కాశీ కుమార్,పూనెం వెంకటేష్, విజయ్, రత్నకర్,శ్రీనివాస్, వసంత, కృష్ణవేణి,శ్రీను, పవన్, రాజేష్, శ్రీవెడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్‌లో వార్షిక రక్షణ పక్షోత్సవాలు



ఇల్లందు ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో గురువారం జరిగిన వార్షిక రక్షణ పక్షోత్సవములు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.దామోదర్ రావు , జీ.ఎం సెంట్రల్ వర్క్ షాప్, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొన్నారు. ముందుగా రక్షణ జెండా ఆవిష్కరించి, అధికారులు ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయి0చారు. జి.యం. వి.కృష్ణయ్య మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు అంటే ఒక వారం రోజులు మాత్రమే కాదు నితం జీవితలో ఈ పని చేసిన రక్షణతో చేయాలి వర్షాకాలం లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పనిచేసేటప్పుడు రక్షణతో చేయాలి అని అన్నారు.అనంతరం ఎన్.దామోదర్ రావు మాట్లాడుతూ ఒక్కరూ ఇంటి నుండి వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వర్క్ ప్రారంభించే ముందు పి.వి.ఈ. కిట్టు, ధరించి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ ప్రతిరోజు చేయాలని, ఎస్.ఓ.పి. ఎస్.ఎం.పి. ప్రతిరోజు ఆచరణలో ఉంచుకోవాలని తెలియజేశారు.అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి స్పాట్ గిఫ్ట్ ఇవ్వటం జరిగింది. టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జిలకు వారు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, (ఈ ఎం) ఎస్.టిపిపి., జి. దామోదర్, ఎస్.ఈ. (ఇ,యం) సి. హెచ్.పి., ఇల్లందు, డాక్టర్ బి.కళ్యాణ్, మెడికల్ సూపరింటెండెంట్, ఇల్లందు ఏరియా, కే.సుధాకర్, ఫోర్మన్ ఎలక్ట్రికల్, జి.నాగసాయి సందీప్, యఫ్.యం. (మెకానిక్), వీరితో పాటు ఇల్లందు ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి మధు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## నేడు స్థానిక అభ్యర్థుల ప్రచారంలో ఎమ్మెల్యే కోరం



ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు మండలంలోకాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నేడు ఎమ్మెల్యే కోరంకనకయ్య ప్రచారంచేయనున్నారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమయ్యే ప్రచారం బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, పుబెల్లి, బాలాజీ నగర్, ఇందిరా నగర్, రాఘబోయినగూడెం, సి.ఎస్.పి బస్తీ, రేపల్లెవాడ, చల్ల సముద్రం, బద్దుగూడెంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముగుస్తుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలిపింది.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## భద్రాచలంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో




భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలు బిఈడి కాలేజ్, నన్నపనేని హై స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఉదయం నుంచే ఓటర్లలో చైతన్యం వెల్లివిరుస్తున్నదని, అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1:00 గంట వరకు మాత్రమే సమయం ఉన్నదని, ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు.అనంతరం ఓటింగ్ ప్రక్రియ ఎలా జరుగుతున్నదని పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా త్వరగా ఓటు వేయించి పంపించాలని, వయోవృద్ధులు, వికలాంగులకు వాలంటీర్ సహాయంతో ఓట్లు వేయించాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకు ఏర్పాటుచేసిన వసతి సౌకర్యాల గురించి ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. భద్రాచలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్న పోలింగ్ సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ముగించడం జరిగిందని, 60 పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించిన పిఓలు, ఓపిఓలు, రూట్ ఆఫీసర్లు మరియు ఇతర సిబ్బంది బాధ్యతతో తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం సిబ్బందికి సహకారం అందించి వారి ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా పోలింగ్ విధులలో పాల్గొనే అధికారులు వారి సిబ్బందిని తీసుకుని సకాలంలో వివిధ పోలింగ్ స్టేషనులకు సురక్షితంగా చేరుకొని అన్ని ఏర్పాట్లు చేసుకొని, సమయాన్నికూలంగా ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించి తిరిగి కౌటింగ్ కేంద్రాలకు తీసుకొని రావడానికి సహకరించిన వివిధ పోలింగ్ స్టేషన్లోని వార్డు ప్రజలకు,పోలింగ్ ఏజెంట్లకు అలాగే ప్రత్యేక రక్షణ కల్పించిన పోలీసులకు, సామాగ్రి తరలించడానికి తిరిగి తీసుకొని రావడానికి అహర్నిశలు పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వాలంటీర్స్ అందరికీ పేరుపేరునా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంపీడీవో నారాయణ, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పినపాక సర్పంచిగా అలివేలు ఘనవిజయం



మణుగూరు ఆర్‌సి / పినపాక,సూర్య(మేజర్ న్యూస్) – పినపాక గ్రామపంచాయతీ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అలివేలు ఘనవిజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాయం అఖిలపై ఆమె ఘన విజయం సాధించారు. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

## బోటుగూడెంలో నూప బాపనమ్మ ఘనవిజయం



మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని బోటుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం, టిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూప బాపనమ్మ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సోంబోయిన రమ్య పై గెలుపొందారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటారని నూప బాపనమ్మ తెలియజేశారు. తన గెలుపుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి గెలుపుకై భారీ ర్యాలీ




పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – సిపిఐ, జనసేన పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవిని సంబంధిత వార్డ్ సభ్యులందరిని అత్యధిక మెజారిటీ తో గెలిపించి స్థానిక గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ కోరారు. దమ్మపేట గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి గెలుపును ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యంఎల్ఏ జారే ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే దిశలో అభ్యర్థి పగడాల రమాదేవి గెలుపు చాలా ముఖ్యమని అన్నారు.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేనీ రుణాలు,లాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు.ఈ దిశలోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ లతో గెలిపించాలని ఆయన కోరారు.అనంతరం అభ్యర్థి పగడాల రమాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్, సిపిఐ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తుల మధ్య అయ్యప్ప స్వాముల ఇరుముడి



**అల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని మర్కోడు రామాలయం సన్నిధిలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవం తెల్లవారుజామున ఉదయం ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనుగోజు నటరాజు గురుస్వామి ఆధ్వర్యంలో హరి హరసుతుడైన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా అయ్యప్ప స్వామి నిర్వహించారు. అయ్యప్ప దైవాభిషేక సన్నిధిలో భక్తులతో పులకరించిపోయింది. స్వామియే శరణమయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప స్వామి..అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భక్తుల గానామృతంతో భక్తి తన్మయత్వం వెల్లి విరిసింది. గురు స్వాముల పాటల బృందం ఆధ్వర్యంలో అయ్యప్పల పాటలు ఏరువాకతో మర్కోడు ప్రాంతమంతా పులకరించిపోయింది. డప్పు దరువులతో, కంజార వాయిద్యాలు, తాళ్ళ భజనలతో ఆ ప్రాంతమంతా దేవా దేవుడు అయ్యప్ప స్వామి నామస్మరణతో తన్మయం చెందింది. అయ్యప్ప నామస్మరణతో పాటు గణనాథుడు సాయిబాబా, నాగరాజు, శ్రీకృష్ణుడు, విష్ణుమూర్తి, అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కుమారస్వామి తదితర ముక్కోటి దేవతల పాటలన్నీ వినులు విందు చేసి అందరిని భక్తి సాగరంలో పాటల బృందం ఆధ్వర్యంలో ముంచేత్తాయి. అయ్యప్ప స్వామి పడిపూజ భక్తులను ఆధ్యాత్మిక ఆనంద డోలికల్లో ముంచెత్తింది.అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి అయ్యప్పల ఆధ్వర్యంలో శాస్త్రత్తముగా నిర్వహించారు.అయ్యప్ప భజన మండలి అయ్యప్ప స్వాములతో దాదాపు గంటలపాటు నిర్వహించిన గానామృతం అందరి మదిలో ఆధ్యాత్మ శక్తిని పెంపొందించాయి అంబరావే.. దుర్గంబరావే..శివతాండవం..గరల కంట..గౌరి వెంట.. గోపాలకృష్ణరా..ఓం శ్రీ సాయి శ్రీ సాయి..గణపతి సోదరా..తీగ నాగన్న ఉయ్యాలో అంటూ.. తదితర ఎన్నో పాటలతో భక్తులు తన్మయత్వం చెందారు. అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పాలాభిషేకం గంగాభిషేకం పన్నీరు అభిషేకం కనకా అభిషేకంతో పాటు నవరసాలతో కూడిన వివిధ రకాలతో ప్రత్యేక అభిషేకాలు పాలాభిషేకం అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. దైవానికి సమస్త అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం సందర్భంగా.. వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక భక్తి పాటలతో పడి పూజకు వచ్చిన భక్తులను అలరింప చేశారు. అనంతరం పడిపూజ కార్యక్రమంలో భాగంగా.. ముఖ్య ఘటమైన అయ్యప్పస్వామి 18 మెట్లను పూలమాలలతో అలంకరించి అయ్యప్ప గణపతి కుమారస్వామి పటాలను పెట్టి స్వామివార్లకు పూజలు నిర్వహించి గురు స్వామి అయ్యప్ప స్వాములు అంతా..18. మెట్లపై కర్పూర హారతి బిల్లలను వెలిగించడంతో స్వాములు భక్తులు నుండి ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అంటూ నామస్మరణలతో ఆ ప్రాంతం అంతా మారుమ్రోగింది.అయ్యప్ప స్వాములు శరణ ఘోషల మధ్య భజనలు కీర్తనలు పాటలు పాడారు.ఈ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక ఉయ్యాలలో పవలింపు సేవతో భక్తి గీతాలపనతో ఈ కార్యక్రమం ముగిసింది.రామాలయం సన్నిధిలో గురువారం 41 రోజులు అయ్యప్ప మాల ధరించి కఠినమైన దీక్షలను ఆచరించిన అయ్యప్ప మాలదారులు గురుస్వామి నటరాజు స్వామి ఆధ్వర్యంలో దీక్ష పూర్తయిన సందర్భంగా ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కోసం పయనమయ్యారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు హారతులు శరణు ఘోషల మధ్య ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు రణం మల్లికార్జున్,రమేష్, సుబ్బారావు, పెరుస్వామి దయాకర్ చారి, కృష్ణారి, రాజబాబు, శ్రీను, కోటేష్, భరత్, వీరభద్రచారి, సద్గుణ చారి, శేఖర్, దొడ్డి సతీష్, కిరణ్, సాగర్,సాయి,తదితర స్వాములు పాల్గొన్నారు.



# మల్లారం సర్పంచ్ బిఆర్ఎస్ కైవసం



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)** – మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం, బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇర్పా సాంబశివరావు ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చందా వరప్రసాద్ పై ఆయన గెలుపొందారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలియజేశారు. తన గెలుపుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# భూపాలపట్నం సర్పంచ్‌గా తోలేం స్వప్న

**మణుగూరు ఆర్‌సి/ పినపాక,సూర్య(మేజర్ న్యూస్)** – మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తోలేం స్వప్న ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె పోటీలో నిలిచారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి స్వాతి పై 16 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

# పాండురంగాపురం సర్పంచ్‌గా ఈసం భవతి



**మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్)** – మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈసం భవతి ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె పోటీలో నిలిచారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూణెం రజితపై గెలిచారు. ఈ విజయంతో వరుసగా రెండవసారి సర్పంచ్ గా గెలిచిన రికార్డ్ ఆమె సొంతం చేసుకుంది. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంచాయతీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**– పంచాయతీ ఎన్నికల మొదటి దఫా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.అశ్వాపురం మండలం ఆనందపురం,మణుగూరు మండలం సమితి సింగారం, బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి,బిపిఎల్ పాఠశాల, సారపాక మజీద్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల అనంతరం భద్రాచలం పంచాయతీలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల,నన్నపునేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి దఫా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# ఆదరించండి.. అవకాశం ఇవ్వండి..

**విద్యావంతురాలు గిరిజన బిడ్డకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి...**

**నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతా..**

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత**




**అల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న మూడో విడత ఎన్నికల్లో అల్లపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తామకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత,తన భర్త కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ వ్యాఖ్యానించారు.గురువారం లక్ష్మీపురం గ్రామ ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత వార్డు మెంబర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆశించిన విధంగా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అల్లపల్లి పంచాయతీని మార్చే కర్తవ్యాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే నెరవేర్చగలదని తెలిపారు సర్పంచ్ గుర్తు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.మన అల్లపల్లి పంచాయతీలో త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు,వీధిలైటు, శుభ్రత వంటి ప్రాథమిక సౌకర్యాలన్నిటిని మెరుగుపరిచి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి ప్రతి ఇంటికి చేరేలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. రాబోయే సంవత్సరంలో అల్లపల్లి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని వాసం సుస్మిత హామీ ఇచ్చారు ప్రజల సమస్యలను దగ్గరగా విని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, మహమ్మద్ అతహార్, కరకపల్లి సుధాకర్, బుర్ర వెంకన్న, నులకతాటి శ్రీను, సుమన్, కోడెం సత్యం, కృష్ణ, మంగ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)**– 3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుండాల గ్రామపంచాయతీ అభ్యర్థి వాంకుడోత్ బీకోజీ ( అజయ్) విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకుడోత్ బీకోజీ (అజయ్) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని, ప్రభుత్వ పెద్దల సహకారంతో గుండాల గ్రామ పంచాయతీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఓటర్ల ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్కె ఖదీర్, దార అశోక్, పాంబోయిన ముత్తయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్,బచ్చలి రామయ్య, గడ్డం శ్రీను, ఎస్కె అబ్దుల్ నబీ, ఖాసీం, వంకుడోతు రమేష్, ఇస్రార్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు



### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య

**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 3వ విడుతలో భాగంగా గుండాల గ్రామ పంచాయతీలో మిత్రపక్షం సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరుపున నిలపడిన అభ్యర్థికి కాకుండ ఇతర పార్టీలతో జతకలిసి కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఈసం పాపారావును జిల్లా కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గతంలో కూడా ఇలా వ్యవహరించిన తన సీనియర్టిని గౌరవించి మందలించి వదిలిపెట్టడం జరిగిందని అయినా అతని తీరు మారలేదన్నారు. నేటి నుండి ఈసం పాపారావు కు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవని తెలిపారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన వారు ఏ స్థాయి వ్యక్తులు అయినా సరే పార్టీ నుండి ఇలాంటి క్రమ శిక్షణా చర్యలే ఎదురుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

# పెద్ద గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాట్ల శివను గెలిపించండి

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 14 తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సమరంలో పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న యువకుడు యాట్ల శివను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కోరారు. ఈ సందర్భంగా పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ లోని అన్ని వార్డులలో గురువారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభ్యర్థి శివ గెలుపును ఆకాంక్షిస్తూ గడపగడపకు ముమ్మర ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి జరగాలంటే అభ్యర్థి యాట్ల శివను వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జారే కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరకాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల అప్పారావు, అన్నవరపు నాగేంద్రరావు, గుర్రం మల్లేష్, యాట్ల మంగారావు, మచ్చుల శివ, తోట పుల్లేష్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై ఇంటింట ప్రచారం

### మాజీ మంత్రి వనమా



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –** పాల్వంచ మండలంలో బిఆర్ఎస్ పార్టీ పంచాయితీల సర్పంచ్ గెలుపుకు మాజీమంత్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మేలతాళాలతో, డప్పు వాయిద్యాలతో వనమా బృందానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. తోగూడెం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేలో రమేష్, దంతలబోరు బిఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకా రమేష్ గెలుపు కోసం వనమా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ వాటర్ ట్యాంకులు తండాకు రోడ్డు ఆదివాసులకు రోడ్డు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన విషయాన్ని మరవరాదన్నారు. అదేవిధంగా గ్రామానికి రూ 10 కోట్లతో ఒక బ్రిడ్జి కట్టించానని అందుకని ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని వనమా అన్నారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ పల్లెలు సస్య శ్యామలమయ్యాయన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని సుందరవందరంగా సస్యశ్యామలంగా తీర్చిదిద్దానన్నారు. నియోజకవర్గంలో ఒక లక్ష మంది పేదలకు ఇల్లు కట్టించా పతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రతి గ్రామానికి వీధిలైట్లు పారిశుద్ధ్యం మంచినీరు ట్యాంకులు నిర్మాణం చేయించానని, పాండురంగాపురం, యానంబైలు, దంతలబోరు, పేటచెరువు దగ్గర కోట్లాది రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేయించానని అభివృద్ధికి మద్దతు ఇచ్చి సర్పంచులు గెలిపించాలని వనమా కోరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్ నాయకులు రమణమూర్తి నాయుడు, కోపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు కాంపల్లి కనకేష్, పాల్వంచ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, తెలంగాణ సురేష్, వాసుమల్ల గౌతం, స్థానిక నాయకులు పోలిపైన వీర్రాజు కన్నయ్య, తోగూడెం రమేష్, కాకర్ల మల్లయ్య, ఎల్లరాజు పోలిపైన శ్రీనివాసరావు, పాత పాల్వంచ డిఆర్.కె, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల హక్కుని గుర్తించిన సిపిఐ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యండి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** ఎస్సీల హక్కుని గుర్తించిన సిపిఐ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ఓటెయ్యండి పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని షెడ్యూల్డ్ కులాలు హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డా తర్వాత ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ తొలగించిన దాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ ను సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించి ఉద్యమానికి అండగా నిలిచినందుకు సిపిఐ పార్టీ అభ్యర్థులకు ఎస్సీ కులాలంతా ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రాంతంలో ఎస్సీ కులాల హక్కులను గుర్తించిన పార్టీలనే గెలిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మద్దతు తెలిపిన వారిని ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, మెంతన ప్రభాకర్, కొండలరావు, బొమ్మెర నాగేశ్వరరావు, కోండ్రు లక్ష్మీనారాయణ, బొమ్మెర యాకోబు, నలందాసు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ప్రైస్ లిస్టను స్పష్టంగా ప్రదర్శించాలి

### జిల్లా వైద్య- ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్

### శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో ఆకస్మిక తనిఖీలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ను జిల్లా వైద్య- ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయన పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల ప్రైస్ లిస్ట్ ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ల్యాబ్‌లో నిర్వహించే రక్తపరీక్షల ధరల జాబితా కూడా రిసెప్షన్ వద్ద ఉంచాలి. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పేర్లను కూడా స్పష్టంగా ప్రదర్శించాలి. వాడే వైల్స్ మూత తొలగించిన వెంటనే, వాటిపై తేదీ, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కాన్పులు నిర్వహించే గదులను శుభ్రంగా ఉంచి, అవసరమైన మందులను తగిన విధంగా నిల్వ చేయాలి. ఆసుపత్రి నిర్వహణలో కనుగొన్న అసమానతలు మరల పునరావృతం కాకూడదని డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ పి.ఎం.ఓ. మోహన్ పాల్గొన్నారు.

# ఓట్ల కోసం నైతిక విలువలు లేని రాజకీయం చేయకండి

### ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే ఊరుకోను

### 50 ఎకరాలు నా పేరు మీద ఉంటే రామాంజనేయ కాలనీ ప్రజలకు ఉచితంగా పంచుతా


### రామాంజనేయ కాలనీ సిపిఐ సర్పంచ్ అభ్యర్థి సరిత ఠాగూర్



**చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** తాను అవినీతి అక్రమాలకు పాల్పడి పంచాయతీ సొమ్ముతో 50 ఎకరాల భూమి కొనుగోలు చేసి వెంచర్లు వేశానని, అవినీతి ఆరోపణలు చేయడం సరి కాదని, ఓట్ల కోసం నైతిక విలువలేని రాజకీయం నీకు అవసరమా అంటూ రామాంజనేయ కాలనీ సర్పంచ్ అభ్యర్థిని సరిత ఠాగూర్ కాంగ్రెస్ నేత జేవిఎస్ చౌదరిపై నిప్పులు చెరిగారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ విద్యాసంస్థల్లో నువ్వు నేర్పే విలువలు ఇవేనా అని ప్రశ్నించారు. విలువలతో కూడిన రాజకీయం చేయండి. విద్యాసంస్థలు నడిపించేవారు విధంగా దిగజారుడు రాజకీయ మాటలు మాట్లాడడం సరికాదని, నైతిక విలువలతో కూడిన రాజకీయం చేయాలని, తాము కూడా ఉన్నత చదువులు చదువుకున్నామని, ఏదో ఆశించి రాజకీయాల్లో రావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇతరులను దూషించేలా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మనం మాట్లాడుతున్నామంటే ఆ మాట మీద నిలబడేలా ఉండాలని చెప్పారు. ఎదుట వారిపై బురద చెల్లె రాజకీయాలు చేయడం సరి కాదని ఆరోపించారు. ఒకవేళ నేను అవినీతి అక్రమాలకు పాల్పడి 50 ఎకరాల భూమి సంపాదించి ఉంటే దానిని జీవిఎస్ చౌదరి నిరూపించాలని ఒకవేళ నిరూపిస్తే ఆ భూమిని పంచాయతీ ప్రజలకు ఇచ్చేస్తానని అన్నారు. అసత్య ప్రచారం చేస్తూ తప్పుడు మాట్లాడడం సరి కాదని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. అయినా నేను సిద్ధంగా ఉన్నానని, అదే 50 ఎకరాల భూమి నా పేరు మీద ఉంటే రామాంజనేయ కాలనీ పంచాయతీ ప్రజలకు ఉచితంగా ఇచ్చేస్తానని హామీ ఇచ్చారు. దిగ జారుడు రాజకీయ చేయవద్దని, ఇది సరికాదని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్ పాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్, నాని, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి

### ఐఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – చుంచుపల్లి మండల పరిధిలోని గౌతంపూర్ గ్రామ పంచాయితీలో రేవంత్ రెడ్డి, పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, రామ సహాయం రఘురామ్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ అనుషను గెలిపించాలని ఐఎన్.టియుసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు.దీనిలో భాగంగా గౌతంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందులో భాగంగా మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మహిళల పట్ల గౌరవాన్ని చాటారు. ముఖ్యంగా జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని తానే ముందుండి నడిపిస్తూ జిల్లాను అభివృద్ధి చేస్తూ ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు.

# దమ్మక్కపేటలో స్వరూప గెలుపు



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండలంలోని దమ్మక్కపేట పంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన మడి స్వరూప ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిపై ఆమె గెలుపొందారు. తనను అధిక మెజారిటీతో గెలిపించిన దమ్మక్కపేట పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం





చండ్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని రేపల్లెవాడ, తుంగారం గ్రామ పంచాయితీల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు,జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న , గ్రంధాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు, బోజ్యానాయక్, శేఖర్,సురేష్, పజల్,పలువురు ప్రముఖులతో కలసి గ్రామపంచాయతీలలో పర్యటించారు. ప్రతి గ్రామంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు అభ్యర్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల వ్యూహాలు అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్షాసమావేశాలు నిర్వహించారు.

## పెద్ద గొల్లగూడెంలో యాట్ల రాందాస్ ముమ్మర ప్రచారం



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్) – ఈ నెల 14 వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాట్ల రాందాస్ గురువారం గొల్లగూడెం పంచాయతీ లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి ని ప్రజలకు తెలియ పరుస్తూ ఓట్లును అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉంగరం గుర్తు పై ఓటేసి అత్యధిక ఓట్లు మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ దిశలోనే పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు ను అందించాలన్నారు. ఈ ప్రచారంలో గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉన్నాయి

### రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

### రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాపు సీతాలక్ష్మి





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్యను గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం రుద్రంపూర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్య కత్తెర గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు కేసీఆర్ అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ పాలనతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. కెసిఆర్ హయాంలో పల్లెలు పచ్చగా వెలిగాయని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలిపారు. 6 గ్యారంటీలు, 420 హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యాకయ్య, మాజీ కౌన్సిలర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, నాయకులు మునీర్, శేఖర్, షరీఫ్, శంకర్, షణ్ముఖ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘంలో చేరికలు

### ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి ఉద్యోగులను "ఓడి"గా పరిగణించాలి

### టిఏ, డిఏలు మంజూరు చేయాలి

### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి కార్మికులకు, క్లార్కులు, ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డ్ తదితరులను "ఓడి"గా పరిగణించి, వారికి టిఏ., డిఏలను కంపెనీ నిబంధనల ప్రకారం వర్తింపచేయాలని పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు.గురువారం సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం జె విఆర్ ఓసి ముఖ్య కార్యకర్తల సమావేశం శ్యామ్ సుందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో హెడ్ ఓవర్ మాన్ అజయ్, హెడ్ ఓవర్ మాన్ చంద్రశేఖర్,ఈపి ఆపరేటర్ ఎ. సుబ్బారావు, ఈపి ఆపరేటర్ జీవ్ సతీష్ కుమార్, అసిస్టెంట్ చైర్మన్ వినయ్ యూనియన్‌లోకి చేరారు.యూనియన్‌లో చేరిన సభ్యులకు నాయకులు స్వాగతం తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం మాధవ్ నాయక్ మాట్లాడుతూ బీఎంఎస్ బలోపేతం అయితేనే సింగరేణిలో ప్రతి కార్మికుడి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, నిస్వార్థంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఏకైక సంఘం బీఎంఎస్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిసారి ఈ సమస్య ఉత్పన్నమవుతున్నప్పటికీ, యాజమాన్యం తాత్కాలిక చర్యలతోనే వ్యవహరిస్తుందని, దీన్ని శాశ్వతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందువల్ల యాజమాన్యం వెంటనే సర్క్యులర్ విడుదల చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే కార్మికులందరినీ "ఓడి"గా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్య పునరావృతమవడానికి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్ టియూసి చేతగానితనం కారణమని, దీనివల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక, ఇటీవలి నాగపూర్లో 6,7, 8 తేదీల్లో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులలో లేబర్ కోడ్స్, సీఎంపిఎఫ్, కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, ఆర్థిక పరిస్థితులపై జరిగిన చర్చలను ఈ సమావేశంలో ముఖ్య కార్యకర్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో, టి. పవన్ కుమార్,జి.వి. కృష్ణారెడ్డి,బి. రామ్ సింగ్, వినయ్, మొగిలి పాకబిరవి, వి. నాగ ప్రసాద్, యు. శ్యామ్ సుందర్, డి నాగేశ్వరరావు, వినయ్, జే. క్రాంతి, ఐత రవి, ఎం.వి. చారి, ఓ. సత్యనారాయణ, డి. వెంకటేశ్వర్లు, ఎం. సురేష్, అజయ్, బి. సురేష్, రాజేష్, బి. శ్రీనివాస్, వీ. మోహన్, జి. సతీష్ కుమార్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# సాంబాయిగూడెంలో సీపీఐ ఘన విజయం



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) – సాంబాయిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో..సీపీఐ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన చిడెం ఉషారాణి విజయం సాధించారు.బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాయం తిరుపతమ్మ పై ఆమె గెలుపొందారు.తనను గెలిపించిన సాంబాయిగూడెం గ్రామ పంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## సింగిరెడ్డిపల్లి సర్పంచిగా పండా ముక్తేష్



మణుగూరుఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని సింగిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్‌గా పండా ముక్తేష్ విజయం సాధించారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆయన పోటీ చేశారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కొర్సా ఆనంద్ , ఇండిపెండెంట్ అభ్యర్థి రామారావులపై కేవలం 4 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.తనని గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.సింగిరెడ్డిపల్లి పంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని తనను ఆదరించిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్దే సిపిఐ అభ్యర్థులకు బలం

-విజయాన్ని అందించండి..
- ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.
-సంక్షేమాపథకాలు పల్లెకు చేరాలంటే సీపీఐ అభ్యర్థులను గెలిపించుకోవాలి.
-కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.
-పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించిన కూనంనేని.



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**
నియోజకవర్గం పరిధిలో గత రెండు సంవత్సరాలుగా జరిగిన అభివృద్దే సిపిఐ అభ్యర్థులకు బలం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని చంద్రలగూడెం, రేగులగుడెం, బంజారా, లక్ష్మీదేవిపల్లి(యూ ), ఉల్వనూర్, మందర్కలపాడు, సత్యనారాయణ పురం, కారెగట్టు, ప్రభాతీ నగర్, యానంబెలు, కిన్నెరసాని, కోడిపుం జులవాగు, పునుగుల గ్రామపంచాయతీల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామాల్లో పారదర్శక పాలనా సిపిఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమని, ప్రజలకు వెన్నంటి ఉండేది సిపిఐ ప్రజా ప్రతినిధులేనన్నారు. ప్రజల్లో మమేకమై గ్రామస్వపరిపాలన కోసం సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వంతో కొట్లాడి వివిధ పథకాల్లో నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, ప్రజాసమస్యలు పరిష్కరించగలిగామన్నారు. ప్రతి పథకాన్ని గ్రామీణ పేదలగడప చేర్చే బాధ్యతాయుత పాలనకు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు సర్పంచ్ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలి..

## -కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం అయిన మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లో ఏర్పాటును పరిశీలించి పంచాయతీ కార్యదర్శి పిల్లి వెంకటేష్కు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పోలింగ్ స్టేషన్ చుట్టూ తాత్కాలిక క్లాత్ ఏర్పాటు చేయాలని, వికలాంగులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేలా వీల్ చైర్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, సిబ్బంది, ఉన్నారు.

# ముమ్మరంగా పంచాయతీ ప్రచారం..

-జోరు పెంచిన సర్పంచ్ అభ్యర్థులు..
-ఇంటింటికి వెళ్లి ఓట్లభ్యర్థన...
-ఎమ్మెస్సార్‌కి ఘనంగా స్వాగతం పలికిన బాలాజీ నగర్ వాసులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది సర్పంచ్- వార్డు అభ్యర్థులు పూర్తిగా ప్రజా క్షేత్రం లోనే గడుపుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలను కలుస్తూ ఓట్ల అభ్యర్థిస్తున్నారు. పలు పార్టీలు బలపరిచిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులకు మద్దతుదారుల తరపున ప్రచారం ముమ్మరం చేశాయి. అభ్యర్థులు మద్దతుదారులు నిత్యం ప్రజల మధ్యనే గడుపుతూ వారి మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తమను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఓటర్లకు వివరిస్తున్నారు. మండల కేంద్రంలోని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా లాకావత్ లక్ష్మి ప్రచారంలో జోరు పెంచారు. గురువారం హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పున నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు తో కలిసి ప్రచారం చేశారు ఈ సందర్భంగా వారికి బాలాజీ నగర్ ప్రాంతవాసులు గజమాలతో స్వాగతం పలుకుతూ, మహిళలు హారతులు , బాలాజీ నగర్ యూత్ పూల వర్షం కురిపించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సర్పంచ్ అభ్యర్థులను వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారణలో పాల్గొన్న జన సందేహాన్ని చూసి ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# యస్.బి.ఐ.టిలో ముగిసిన రెండు రోజుల హ్యాకథాన్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రెండు రోజుల హ్యాకథాన్ బుధవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హ్యాకథాన్ లో భాగంగా 35 బృందాలు పాల్గొనగా విద్య, ఆరోగ్య, వ్యవసాయ, స్వేచ్ఛ, ఆర్థిక రంగం, గ్రీన్ ఎనర్జి, వినోధం వంటి థీమ్స్ పై విద్యార్థులు వారి వారి ఆలోచనలను ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా౹౹ జి. ధాత్రి తెలిపారు. మూడు అంచలుగా పరీక్షించి విజేతలను ఎంపిక చేసినట్లు, గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గెలుపొందిన వారిలో మొదటి స్థానంలో జె. పార్థు. కె. ఆదర్ష్, బి. అభిలాష్, ద్వితియ స్థానంలో బి. జషిక, కె. ఖ్యాతి, పి. హాసిని తృతీయ స్థానంలో కె. చరణిశ్రీ, పి. శ్రీకృతిక, యల్. అమృత, యమ్. నమ్రత నిలిచారని ప్రకటించారు. మిగిలిన స్థానాలలో టెక్ స్పార్క్, క్యాంపస్ మార్ట్, ఐడియా ఆర్కిటెక్స్, ఉత్తమ ప్రదర్శనకు గాను స్వప్నిక, యు. జయశ్రీ నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్ క్యుబేషన్ సెల్ ఇనఛార్జ్ డా. మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా.అమిత్ బింధాజ్, డా. చరణ్ సింగ్, డా. సుప్రియ, డా. స్ఫూర్తి, డా. పద్మావతి, డా౹౹ పి. రామకృష్ణ, యస్. నాగమణి, డా. జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత పాల్గొన్నారు.

# పాలేరులో కాంగ్రెస్ 'పవర్ షో'

- తిరుమలాయపాలెలో తమ్ముడు నేలకొండపల్లిలో మేనల్లుడు
- ప్రచార వేగాన్ని రెట్టింపు చేసిన అధికార పక్షం
- అభివృద్ధి...సంక్షేమాల సందేశం ప్రజల్లోకి బలంగా







**తిరుమలాయపాలెం /నేలకొండపల్లి :సూర్య (మేజర్ న్యూస్)-**
రెండో విడత గ్రామ పంచాయతీ ప్రచారం ముగియడానికి కేవలం ఒకరోజు మాత్రమే మిగులుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకలాపాలను మరింత వేగవంతం చేసింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి హడావిడి చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవు తున్నారు .తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముజాహిద్‌పురం, కాకరవాయి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో మంత్రి మేనల్లుడు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగాపురం తండా, అప్పల నరసింహాపురం, రాయగూడెం గ్రామా ల్లో ప్రచారం నిర్వహి ంచి ప్రజల మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వారు మాట్లా డుతూ...' 'పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో



పాలేరు అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోంది. గ్రామ స్థాయిలో ఈ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ , మిత్రపక్షాలు బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు గెలవాలి" అని పిలుపునిచ్చారు.మంత్రి పొంగులేటి తమ్ముడు ప్రసాద్ రెడ్డి... మేనల్లుడు దయాకర్ రెడ్డి ఇద్దరూ ప్రచార రంగంలో దూకుడుగా దిగడంతో పాలేరు మొత్తం కాంగ్రెస్ శక్తి ప్రదర్శనతో కోలాహలంగా మారింది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతల జోరు, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం ఇవి రెండూ అధికార పార్టీకి అనుకూలంగా వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 12 డిసెంబర్ 2025

# వైరా మండల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా


లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరశురాముడు


లక్కిరెడ్డి నాగలక్ష్మి


భూక్యబాలాజీ నాయక్





తడికమళ్ళ నాగేశ్వరరావు. ముసలిమడుగు


కారుమంచి యేసు


అష్టగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత


దాచా పురం సర్పంచ్ గూడూరు వెంకటరవమ్మ

**వైరాసూర్య ఆర్సిః**

వైరా మండలంలో గురువారం నాడు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. కాంగ్రెస్ పార్టీనాలుగు పంచాయితీలుగతంలోఏకగ్రీవంఅయ్యాయి. నారపునేనిపల్లి శీలం వెంకట్ రెడ్డి ఏకగ్రీవం లక్ష్మీపురం నూతి వెంకటేశ్వరరావు ఏకగ్రీవం గోవిందాపురం రంగిశెట్టి కళావతి ఏకగ్రీవం పుణ్యపురం మరియమ్మ కాంగ్రెస్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. మిగిలిన 18 పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ 16 పంచాయతీలు గెలుచుకుంది బిఆర్ఎస్ పార్టీ ఒకటి సిపిఎం పార్టీ ఒకటి గెలుచుకున్నాయి స్టేజి పినపాక రాజు కాంగ్రెస్ ముసలిమడుగు తడికమళ్ళ నాగార్జున కాంగ్రెస్ విప్పలమడక మేడ హేమిమా చక్రపాణి కాంగ్రెస్ లింగన్నపాలెం చెంగల పరశురాముడు కాంగ్రెస్ గరికపాడు లక్కిరెడ్డి నాగలక్ష్మి కాంగ్రెస్ దాచాపురం గూడూరు వెంకటరావమ్మ కాంగ్రెస్ గన్నవరం కారుమంచి యేసు కాంగ్రెస్ ఖానాపురం బాలాజీ కాంగ్రెస్ కొండకుడిమ జెర్రీ పోతుల వినోద్ కాంగ్రెస్ రెబ్బవరం వేల్పుల జ్యోతి కాంగ్రెస్ గొల్లపూడి మేడూరి రామారావు గొల్లనపాడు ఆళ్ల వెంకటరావు కాంగ్రెస్ పాలడుగు గద్దల నరసింహారావు కాంగ్రెస్ వల్లపురం హనుమంతరావు కాంగ్రెస్ తాటిపూడి జవ్వాజి అశ్విని కాంగ్రెస్ కొస్తాల మంచాల విజయలక్ష్మి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు బిఆర్ఎస్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సిరిపురం అష్టగుర్తి కంచర్ల అనిత సిపిఎం గెలుచుకుంది మండలంలో మొత్తం 22 పంచాయతీల్లో 20 పంచాయతీలు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించింది.

# కొణిజర్ల మండలంలో గెలుపొందిన అభ్యర్ధులు..

## -27 పంచాయితీ లోకాంగ్రెస్-18టిఆర్ఎస్-4 సిపిఎం-1.టిడిపి-1 సిపిఐ-1,స్వతంత్ర అభ్యర్థులు -2

## - తొలి బోనికొట్టిన మేకలకుంట కాంగ్రెస్ అభ్యర్ధి అనీత.



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కొణిజర్ల మండలంలో 27 గ్రామపంచాయుతి లలో గురువారం నిర్వహించిన పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై 1:00 ముగిసింది. ఎటువంటి సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది మంచి బందోబస్తు నిర్వహించారు సిపి సునీల్ దత్ కొండవనమాల గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం కాగా మండలంలోని నిలువడిన ఫలితాలలోమేకల కుంట గ్రామానికి చెందిన 1భూక్య అనిత (కాంగ్రెస్)తొలి బోని కొట్టింది. అంజనాపురం గ్రామానికి చెందిన 2అంబడిపూడి కమల(కాంగ్రెస్), గద్దలగూడెం గ్రామానికి చెందిన 3భూక్య సునీత రామ్ లాల్ (కాంగ్రెస్)బొడియతండ గ్రామంలో 4వడిత్య భద్రకాళి(కాంగ్రెస్)5కొత్త కాచారం గ్రామానికి చెందిన 5మోదుగు స్రవంతి(కాంగ్రెస్),అన్నవరం గ్రామంలో 6భూక్య నాగరాజు (టిఆర్ఎస్ )మెజార్టీతో గెలుపొందారు. ఉప్పలచిలక గ్రామానికి చెందిన 7గుగులోత్ శారద(టిఆర్ఎస్) గెలుపొందిగా మల్లుపల్లి గ్రామానికి చెందిన 8బదావత్ చింతామణి (కాంగ్రెస్)మంచి మెజార్టీతో గెలుపొందింది. లక్ష్మీపురం లో 9భానోతు సావిత్రి(కాంగ్రెస్ )గెలుపొందగా, రామ నరసయ్య నగర్ గ్రామానికి 10ఆంగోతు కిరణ్(కాంగ్రెస్)గెలుపొందారు. తీగల బంజరలో 11నూనవత్ శ్రీనుటి (టిఆర్ఎస్) గెలుపొందారు. లింగగూడెం గ్రామానికి చెందిన 12పందిళ్ళ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) మంచి మెజార్టీతో గెలుపొందారు. సాలె బంజర గ్రామానికి చెందిన 13పోగుల శ్రీనివాసరావు (టి ఆర్ఎస్ )తన ప్రత్యర్థ పై మెజార్టీ ఓట్లతో గెలుపొందారు. గోపవరం గ్రామంలో 14అబ్బూరి నరహరి (కాంగ్రెస్) ప్రత్యర్థుపై మంచి మెజార్టీ గెలుపొందారు. గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన 15 గొలమంధల ఆదిత్య(స్వతంత్ర)గెలుపొందారు. పెద్దగోపతి 16వెలనాటి సునీత(టిడిపి), రాజ్య తండా గ్రామానికి చెందిన 17బానోత్ పుష్పవతి (కాంగ్రెస్) గెలుపొందాగా కొండవణమాల గ్రామంలో 18గోసు నాగమణిమధు(కాంగ్రెస్) గెలుపొందారు. కొణిజర్ల గ్రామంలో19 గూ పుష్పావతి( కాంగ్రెస్) ) గెలుపొందారు. సింగరాయపాలెం గ్రామానికి చెందిన 20వేము నాగరాజు( సిపిఎం) గెలుపొందగా, చిన్న గోపతి గ్రామంలో 21సవల నాగేశ్వరరావు(కాంగ్రెస్) భారీ మెజార్టీతో గెలుపొందారు. తుమ్మలపల్లి గ్రామంలో 22డేరంగుల.వెంకటరమణ తో (టి ఆర్ఎస్), గొబ్బుగుర్తి గ్రామంలో 23దంతాలప్రశాంతి (కాంగ్రెస్) మెజార్టీతో గెలుపొందిగా, అమ్మపాలెం గ్రామంలో24 గాలిబ్ పాషా ( కాంగ్రెస్) చిన్నమునగాల గ్రామంలో25 పూనాటి బాబు(కాంగ్రెస్), పెద్ద మునగాల గ్రామంలో 26 దేగల మరియమ్మ (కాంగ్రెస్) గెలుపొందగా, తనికెళ్ల గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేసిన 27గడల కళావతి (సిపిఐ)భారీ మెజార్టీతో ప్రత్యార్ధ పై గెలుపొంధారు.

మధ్యాహ్నం నుండి రాత్రి 9:30 వరకు లెక్కింపు కొనసాగింది 27 పంచాయతీలో వెలువడిన ఫలితాల్లో అత్యధిక మెజార్టీ కొనిజర్లకు రాగా, పెద్ద మునగాల అభ్యర్థికి స్వల్ప మెజారిటీ వచ్చింది. వెలువడిన ఫలితాల్లో తొలి గెలుపు మేకలకుంట గ్రామం కాగా చివరి గెలుపు రాత్రి 9గ,,కు తనికెళ్ల గ్రామంలో చోటుచేస్తుంది. నిర్వహించిన ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కొనిజర్ల గ్రామంలో ఆర్డిఓ నరసింహారావు పరిశీలించారు. తాసిల్దార్ నారపోగు అరుణ, ఎంపీడీవో వర్ష,ఎస్సై సురాజ్ , రెవిన్యూ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పరిశీలించారు.



# పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామా రావు

**-చింతకాని, కొణిజర్ల, వైరా, రఘునాథ పాలెం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ సందర్భంగా గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు చింతకాని మండలంలోని పందిళ్లపల్లి, జగన్నాధపురం చింతకాని, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా కట్టుదిట్టంగా నిర్వహణకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథ పాలెం మండలంలో సత్తా చాటిన బిఆర్ఎస్

**-పలు గ్రామ పంచాయతీలు గెలుచుకున్న బి.ఆర్.ఎస్**
**-అధికారంలో లేకపోయినా 15కు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకొని సత్తా చాటిన బిఆర్ఎస్**
**-బి.ఆర్.ఎస్ శ్రేణుల్లో జోష్**

**రఘునాథ పాలెం (సూర్య మేజర్ న్యూస్)**
రఘునాథ పాలెం మండలం లో 15 కు పైగా గ్రామ పంచాయతీలు బి.ఆర్.ఎస్ గెల్చుకొని తన ఉనికిని చాటుకుంది.గురువారం జరిగిన గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పలు గ్రామ పంచాయతీలలో సర్పంచుల స్థానాలు గెలుచుకొని తమ ఉనికిని కాపాడుకొంది.ఖమ్మం నియోజక వర్గంలో రఘునాథ పాలెం మండలం ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉన్న మండలం కావడం విశేషం. రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాలోతు సుశీల 42ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్ .వి.బంజర బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి జర్పుల సౌందర్య 129 ఓట్లు,రఘునాథపాలెం మండలం కే. వి బంజర బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి భూక్యా సరిత 32ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.రఘునాథపాలెం మండలం మూలగూడెం బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి జర్పుల రవీందర్ 79ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.రఘునాథపాలెం మండలం జీకే బంజర సర్పంచ్ అభ్యర్థి మాలోతు జ్యోతి 84ఓట్ల మెజారిటీతో,రఘునాథపాలెం మండలం రాంక్యా తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు మూర్తి 45 ఓట్ల మెజారిటీతో,రఘునాథపాలెం మండలం శివాయిగూడెం సర్పంచ్ అభ్యర్థి బానోతు సునీత 68ఓట్ల మెజారిటీతో ,రఘునాథపాలెం మండలం రాంక్యా తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు మూర్తి 45ఓట్ల మెజారిటీ,రఘునాథపాలెం మండలం మంచుకొండ సర్పంచ్ అభ్యర్థి మాలోతు శంకర్ 270ఓట్ల మెజారిటీతో రఘునాథపాలెం మండలం బద్యతండా సర్పంచ్ అభ్యర్థి నునావత్ పెంట్యా ఒక్క ఓటు మెజారిటీతో ,రఘునాథపాలెం మండలం వేపకుంట్ల సర్పంచ్ అభ్యర్థి పొట్లపల్లి రమాదేవి 219ఓట్ల కోటపాడు బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొంటె ముక్కల వెంకటేశ్వర్లు 38 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఖమ్మం నియోజకవర్గం. రఘునాథపాలెం మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలుండగా.. అందులో 5 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా.. 32 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ నియోజ కవర్గంలో అనూహ్యంగా బీఆర్ఎస్ జెండా ఎగిరింది.సుమారు 15 బీఆర్ఎస్ మద్దతుదారులుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందడం విశేషం. ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న రఘునాథపాలెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆశించిన మేర సర్పంచ్ స్థానాలు గెలుపొందడంతో ఆపార్టీ నాయకులు, శ్రేణులు జోష్ లో ఉన్నారు.

# యువ నాయకుడు తుమ్మల యుగంధర్ నాయకత్వంలో రఘునాథ పాలెం మండలంలో అత్యధిక సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్

**-కాంగ్రెస్ ఖమ్మం సిటీ కార్పొరేషన్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నియోజకవర్గం లోని రఘునాథ పాలెం మండలం లోయంగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ నాయకత్వంలో ఆయన సూచన సలహాలుతో పారదర్శకంగా జరిగిన రఘునాథపాలెం మండలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో 26 గ్రామపంచాయతీలో ఘనవిజయం సాధించి నందుకు కాంగ్రెస్ ఖమ్మం సిటీ కార్పొరేషన్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు.





# మండలంలో అధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటికే కలకోట పంచాయతీని కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం చేసుకుంది. సర్పంచ్ గా పైడిపల్లి అనిత ఎన్నికయ్యారు. సర్పంచ్ లు గా సీతానగరంకు కొమ్మగిరి బిక్షమయ్య(కాంగ్రెస్) 44 ఓట్లు, గోవిందాపురం(ఎ) ఇస్రం కరుణ (కాంగ్రెస్) 75, రామాపురం మందా మంగమ్మ (కాంగ్రెస్) 47, తూటికుంట్ల తూళ్లూరి లక్ష్మీనర్సయ్య(కాంగ్రెస్) 650, రాయనపేట కర్నాటీ రామకోటేశ్వరరావు(కాంగ్రెస్) 204, చిరునోముల అనుమోలు చంద్రకళ(కాంగ్రెస్) 400, మోటమర్రి మర్రి సురేష్(కాంగ్రెస్) 92, బ్రాహ్మణపల్లి ఈది కనకతార(కాంగ్రెస్) 389, చిన్నబీరవల్లి చంద్ర సరిత (కాంగ్రెస్) 8 ఓట్లు, నారాయణపురం కొంగల శ్రీనివాసరావు(కాంగ్రెస్) 201, రాపల్లి తాళ్లూరి వెంకటరమణ(కాంగ్రెస్) 75, గార్లపాడు తాతా లక్ష్మీనారాయణ(సీపీఎం) 98, లక్ష్మీపురం మర్రి శిలువ(బీఆర్ఎస్) 37. ఆళ్లపాడు తెల్లబోయిన నాగేశ్వరరావు (బీఆర్ఎస్) 58, గోవిందాపురం (ఎల్) మందా కరుణ (సీపీఎం) 350, జానకీపురం కర్లకుంట సులోచన (స్వతంత్ర అభ్యర్థి) 45, చొప్పకట్లపాలె కాటేపల్లి ఆశ్విని(బీఆర్ఎస్) 143, బోనకల్ బాణోతు జ్యోతి(బీఆర్ఎస్) 960, రావినూతల ముడావత్ సైదా (బీఆర్ఎస్),ముష్టికుంట్ల పిల్లల మర్రి నాగేశ్వరరావు (కాంగ్రెస్), 283,పెద్ద బీరవల్లి చింతలచెరువు కోటేశ్వరరావు (సిపిఎం ) 362 మెజార్టీ లతో గెలుపొందారు. రావినూతల ముడావత్ సైదా (బిఆర్ఎస్) అభ్యర్థి గెలుపు దిశగా పయనిస్తున్నారు. ఇంకా కౌంటింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 04, స్వతంత్ర అభ్యర్థి 01, సిపిఎం 03 స్థానాలను కైవసం చేసుకున్నాయి.

# మండలంలో సర్పంచులుగా విజయం సాధించిన అభ్యర్థులు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి,ఎరుపాలెం మండలంలో 31 గ్రామపంచాయతీలకు గాను ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.కాగా 25 గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికకు అభ్యర్థులు పోటీపడ్డారు. తమ అదృష్టాలను పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు తమ బలాబలాలను ప్రదర్శించి శక్తి వంచన లేకుండా విజయం కోసం కృషి చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా గెలిచిన అభ్యర్థులు.ఎర్రుపాలెం గ్రామపంచాయతీ సర్పంచుగా బనిగండ్లపాడు బలుస్సపాటి. జయరాజు,ఎర్రుపాలెం నంద్రు అశ్విని కాంగ్రెస్ రెబల్,తెల్లపాలెం తిప్పాబత్తిన రోజా కుమారి కాంగ్రెస్,బంజర వేమిరెడ్డి అన్నపూర్ణ కాంగ్రెస్, వెంకటాపురం బొగ్గుల గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్, రాజుపాలెం గురజాల మరియమ్మ టిఆర్ఎస్,టిడిపి కూటమి, నరసింహాపురం శీలం రామకోట రెడ్డి టిఆర్ఎస్, సిపిఎం కూటమి, బుచ్చిరెడ్డిపాలెం కూటమిగూడూరు లాలయ్య టిఆర్ఎస్,రాజుల దేవరపాడు పాశం అనూష కాంగ్రెస్,మామునూరు షేక్ పెద్దబాబు సాహెబ్ కాంగ్రెస్,లక్ష్మీపురం తల్లపరెడ్డి.నాగిరెడ్డి కాంగ్రెస్, అయ్యవారిగూడెం కాలసాని నాగరాజు కాంగ్రెస్,భీమవరం వంగల.నాగేశ్వరరావు కాంగ్రెస్, విద్యానగర్ కోట. వజ్రమ్మ కాంగ్రెస్,గుంటుపల్లి గోపవరం వేల్పుల బెంజిమెన్ బిఆర్ఎస్,ఇనగాలి గొల్లమందల.అనసూర్య కాంగ్రెస్,మొలుగుమాడు గంటా తిరపతమ్మ కాంగ్రెస్,సఖినవీడు చింతిరాల.ఇమేలమ్మ ,తక్కెళ్ళపాడు ముక్కర రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్,మీనవోలు కోట కన్నమ్మ కాంగ్రెస్, పెగళ్లపాడు కాంగ్రెస్కాకర్లపూడి.అనిల్ కాంగ్రెస్,రేమిడిచర్ల కాపు వరప్రసాద్(స్టాలిన్) కాంగ్రెస్ రెబల్, రామాపురం కొల్లు లక్ష్మి బిఆర్ఎస్,కొత్తపాలెం జానకి సాంబశివరావు కాంగ్రెస్,గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా విజయాన్ని సాధించారు.ఏకగ్రీవమైన పంచాయితీలు జమలాపురం తుళ్లూరు నిర్మల కుమారి ఇండిపెండెంట్, చొప్పకట్లపాలెం బొగ్గుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్,గట్ల గౌరవరం బండ్ల రాణి కాంగ్రెస్,రామన్నపాలెం వేమిరెడ్డి పరమేశ్వరి కాంగ్రెస్,కాచవరం షేక్ ఫాతిమాబి కాంగ్రెస్,కండ్రిక భూక్య రాము కాంగ్రెస్ ఏకగ్రీవమయ్యారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సర్పంచ్ అభ్యర్థి:చింత జగన్నాధం




**సర్పంచ్‌గా తనను దివించాలని ఓటర్లకు అభ్యర్థన**

**సూరారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా నని హామీ**

**కత్తెర గుర్తుపై ఓటు వేయాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి**

**జూలూరుపాడు, సూర్య మేజర్ న్యూస్) :** మండలంలోని సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి చింత జగన్నాథం కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిగా తను ఎన్నికల బరిలో నిలిచానని గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తన కత్తెర గుర్తుపై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీతొనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. సూరారం గ్రామ పంచాయతీలొ నెలకొన్న సమస్యలను ప్రస్థావించారు.గ్రామంలోని రైతాంగం వ్యవసాయ పొలాలకు వెళ్ళేందుకు బండ్లరేవు వాగు వద్ద అవస్థలు పడుతున్నారని,వాగుపై చప్టా నిర్మాణ పనులు కొంతవరకు జరిగి పనులు నిలిచిపోయాయని త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిందని ఉందని తెలిపారు.సూరారం గ్రామం నుంచి నాచారం వెళ్లేందుకు రహదారి రోడ్డు మార్గం జరగాల్సిన అవసరం ఉందని,తద్వారా ప్రజా రవాణా సౌకర్య వంతంగా ఉంటుందని తెలిపారు.గ్రామంలొ గ్రంధాలయం,కరెంట్,ఇతర మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చింత జగన్నాధం పేర్కొన్నారు.తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే సూరారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా నిలుపుతానని జగన్నాధం హామీ ఇచ్చారు.2023 సాధారణ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన మాలోత్ రాందాస్ నాయక్ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేశానని జగన్నాథం పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేసారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం తమ సూరారం గ్రామంలో పంచాయతీ కార్యాలయ నూతన భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు.రాందాస్ నాయక్ కృషితొనే ఇది సాధ్యమైందన్నారు.వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ల బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కత్తెర గుర్తు పై గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ ఆదిక్యంతో గెలిపించాలని చింతా జగన్నాథం అభ్యర్థిస్తున్నారు.



తాను సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో నెలకొండ్ల సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు చింతా జగన్నాథం హామీ ఇచ్చారు.చింత జగన్నాథం 2013 గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిచారు.పదవి కాలం పూర్తవకుండానే కోర్టు ఆదేశాల మేరకు సర్పంచ్ పదవీ నుంచి వైదొలిగారు.అనంతరం 2019 సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి తన ప్రత్యర్థి బానోతు కళావతి చేతిలో ఓటమిపాలయ్యారు.2013 ఎన్నికల్లో పదవికాలాన్ని అనుభవించకుండా దిగిపోయిన చింత జగన్నాథం పట్ల గ్రామ ప్రజల్లో సానుభూతి ఉంది.సూరారం గ్రామ ప్రజలకు జగన్నాధం అందించిన సేవలు,సహకారం ఆయనకు కలిసివచ్చే అంశాలు.సూరారం గ్రామంలో మొత్తం 963 ఓటర్లలో పురుషులు 477,మహిళలు 486 ఉన్నారు.గ్రామపంచాయతీలొ 8 వార్డులకు 16 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.



# గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయండి

**గుగులోత్ జానకిరాం ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి**

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సీతంపేట బంజర గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గుగులోత్ జానకిరాం ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా గురువారం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ సొసైటీ చైర్మన్ మండే. వీరహనుంతరావు, యువజన నాయకులు అబీద్,కోటేష్, కోటి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసి సీనియర్ నాయకులు ఆర్.డేవిడ్ రాజు తండ్రి మృతి

**నివాళులార్పించిన ఎండీ.రజాక్,బానోత్ కేస్లీ**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ గ్రామ పంచాయితీ నాలెరియా బస్తి వాస్తవ్యులు ఐఎన్టీయుసి సీనియర్ నాయకులు ఆర్.డేవిడ్ రాజు తండ్రి రామిళ్ల మల్లయ్య అలియాస్ సామెల్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్, బానోత్ కేస్లీలు గురువారం మల్లయ్య పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ వారికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో బూటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, గోపు కుమార్, మోహన్ రెడ్డి సత్యనారాయణ, జాడిప్రసాద్, చిరంజీవి, రమాకాంత్, కొమరయ్య, తదితరులు ఉన్నారు.

# మణుగూరులో..కాంగ్రెస్ కూటమికి తొమ్మిది..

**బీఆర్ఎస్ కూటమికి మూడు**



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) :** స్థానిక ఎన్నికల్లో మణుగూరు మండలంలో కాంగ్రెస్,సీపీఐ పార్టీలు బలపర్చిన మంది అభ్యర్థులు తొమ్మిది సర్పంచ్ స్థానాలను కైవసం చేనుకోగా..బిఆర్ఎస్,సీవీఎం అభ్యర్థులు మూడు సర్పంచ్ స్థానాలను దక్కించుకున్నారు.తోగ్గుడెం, విప్పల సింగారం,లంక మల్లారం,గుట్ట మల్లారం,తిర్లాపురం,బుగ్గ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా..సాంబాయిగూడెం, రామానుజవరం రెండు సర్పంచ్ స్థానాల్లో పోటీ చేసిన సీపీఐ తన సత్తాను చాటుకుంది.ఇదిలావుండగా దమ్మక్కపేట, ముత్యాలమ్మ నగర్ లలో బిఆర్ఎస్ గెలిచి సత్తా చాటింది.పగిడేరులో మాత్రం సీపీఎం అభ్యర్థి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.మరో రెండు మేజర్ గ్రామ పంచాయతీలు సమితి సింగారం,కూనవరం ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.



# అధికారుల సమన్వయంతో స్థానికం..ప్రశాంతం

**పోలింగ్‌ను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు**

**ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**మణుగూరు ఆర్ సి/ పినపాక, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మణుగూరులో స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఎన్నికల్లో ఎటువంటి అవాంతరాలు.. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా డిఎస్పీ రవీందర్ రెడ్డి నేతృత్వంలో సి ఐ పాటి నాగబాబు,ఎస్సైలు నగేష్, శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా మణుగూరు ఏరియాలో జరుగుతున్న రాజకీయ రగడ నేపథ్యంలో స్థానిక ఎన్నికలను మణుగూరు పోలీసులు ఒక ఛాలెంజ్ గా తీసుకున్నారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన దగ్గరనుండి ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.మణుగూరులో సమితి సింగారం పంచాయతీ కొంత సమస్యాత్మక%శీ%గా ఉండడంతో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగడంలో సక్సెస్ అయ్యారు.గురువారం జెడ్పీ హైస్కూలులో జరిగిన ఎన్నికల సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.



